# <u>పత్రికా ప్రకటన</u>

తేది.02-02-2017.

## రాత్రి సమయాల్లో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు అంతరాష్ట్ర నేరస్థులు మరియు ముగ్గురు రిసీవర్లు అరెస్ట్

***సుమారు 20 లక్షల విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.02.02.2017న సిసిఎస్ పోలీసులు వివిధ ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహించే క్రమంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి చిట్టినగర్, సొరంగం సమీపంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

ఈ నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులు పాత నేరస్థులైన కొర్రపాటి వీరనాగరాజు (28) మరియు కాకర్ల వెంకటేష్‌లు (28) కలసి తాళాలు వేసి ఉన్న ఇళ్ళను గమనించి, రాత్రిపూట తాళాలు పగులగొట్టడం లేదా కిటీకి సందుల్లో నుండి వెనుకవైపు తలుపు గడియను కర్రతో తొలగించి దొంగతనాలకు పాల్పడినట్లు, దొంగిలించిన చోరీ సొత్తును మరో ముగ్గురు రిసీవర్ల ద్వారా విక్రయించినట్లు తెలియడంతో వీరిచ్చిన సమాచారం మేరకు ముగ్గురు రిసీవర్లయిన చిట్టినగర్‌కు చెందిన నగిడి దుర్గాప్రసాద్ (24), జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి చెందిన పిళ్ళా అచ్యుతరావు (56), మరియు వాగుసెంటర్‌కు చెందిన జెర్రిపోతుల పైడిరాజు (50)లను కూడా అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, ఐదుగురు వ్యక్తుల నుండి సుమారు రూ.20 లక్షల విలువైన 548 గ్రాముల బంగారు ఆబరణాలు, 400 గ్రాముల వెండి వస్తువులు మరియు రూ.2.85 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ చిట్టినగర్‌కు చెందిన కొర్రపాటి వీరనాగరాజుపై 2000 సం॥ నుండి విజయవాడ, ఏలూరు, గుంటూరు, నరసరావుపేట, తెనాలి, వెస్ట్‌గోదావరి, ఒంగోలు మరియు ఖమ్మం మరియు నల్గొండ జిల్లాల పోలీస్‌స్టేషన్‌లలో సుమారు 100కి పైగా రాత్రి సమయాల్లో ఇళ్ళ దొంగతనం కేసులు నమోదు కాగా ఆయా కేసుల్లో పలుమార్లు వీరనాగరాజు జైలుకు వెళ్ళడం జరిగింది. సుమారు సంవత్సరం క్రితం ఇళ్ళ దొంగతనం కేసులో ఖమ్మం జైలుకు వెళ్ళిన సమయంలో నాగరాజుకు జైలులో ఉన్న మరో పాత నేరస్థుడు వెంకటేష్‌తో పరిచయం ఏర్పడింది. చెడు వ్యసనాలకు బానిసలై సులబంగా డబ్బు సంపాదించి విలాసవంతంగా జీవించాలనుకున్న ఇద్దరు నిందితులు పాత నేరప్రవృత్తిని మార్చుకోకుండా జైలు నుండి బయటకు వచ్చిన అనంతరం తిరిగి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు.

నిందితులు ఇద్దరు కలసి పగటి సమయాల్లో వివిధ ప్రదేశాల్లో సంచరిస్తూ తాళం వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా గమనించి రాత్రి సమయాల్లో నేరం చేయాలనుకున్న ప్రదేశానికి చేరుకుంటారు. చుట్టు ప్రక్కల జనసంచారం లేరని నిర్ధారించుకుని ఇళ్ళ తలుపు తాళాలు పగులగొట్టడం లేదా కిటికీ సందుల్లో నుండి కర్ర సహాయంతో తలుపుకు లోపల పెట్టిన గడియను తొలగించడం ద్వారా ఇళ్ళలోకి ప్రవేశించి దొంగతనాలు చేసి, అనంతరం అక్కడి నుండి జారుకుంటారు.

*(మిగతా 2వ పేజీలో ...)*

నిందితులు ఇద్దరు కలిసి మార్చినెలలో పటమట పరిధిలోని బొప్పన చంద్రశేఖర్ ఇంటిలో దొంగతనం చేశారు. మరియు అదేనెల చివరిలో ఇబ్రహీంపట్నం పరిధిలోని గుంటుపల్లికి చెందిన కిలిమి వెంకట రమణ ఇంటిలో దొంగతనం చేశారు. తరువాత ఆగస్టు నెలలో విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పచ్చమేడ బజారు కాకాహైమావతి ఇంటిలో దొంగతనం చేశారు. ఈ క్రమంలో వారికి రిసీవర్లు పరిచయం అయ్యారు.

తరువాత సెప్టెంబర్ నెలలో భవానీపురం హెచ్.బి.కాలనీకి చెందిన గుంటూరి శ్రీరామ చంద్రరావు ఇంటిలో, ఇబ్రహీంపట్నం పరిధిలోని గుంటుపల్లి చెరుకుమళ్ళ రామకృష్ణ ఇంటిలో, అదే ప్రాంతనికి చెందిన బుడ్డి సాంబశివరావు ఇంటిలో, పశ్చిమ ఇబ్రహీంపట్నంకు చెందిన చాగర్లమూడి సాంబశివరావు ఇంటిలో, షేక్ నాగూర్ బాషా ఇంటిలో మరియు అదే ఏరియాకు చెందిన షేక్ అహ్మద్ ఇంటిలో దొంగతనం చేశారు. మరియు పటమట పరిధిలో పి.అండ్.టి.కాలనీకి చెందిన ఉమ్మిడిశెట్టి వెంకట దుర్గాప్రసాద్ ఇంటిలో దొంగతనం చేశారు.

అదే విధంగా అక్టోబర్ నెలలో ఇబ్రహీంపట్నం పరిధిలోని మూలపాడుకు చెందిన కట్టా వెంకటమ్మ ఇంటిలో, నవంబర్ నెలలో భవానీపురం పరిధిలోని స్వాతీ సెంటర్‌కు చెందిన కునుకు మధునాయుడు ఇంటిలో, గొల్లపూడికి చెందిన ప్రతాప్ ఇంటిలో దొంగతనం చేశారు. సత్యనారాయణపురం పరిధిలోని కె.సి.పి. కాలనీకి చెందిన కోనా సర్వేశ్వర రావు ఇంటిలో దొంగతనం చేశారు. డిసెంబర్ నెలలో భవానీపురం పరిధిలోని జోజీనగర్ ఏరియాకు చెందిన మల్లేశ్వరరావు ఇంటిలో, మైలురాయి సెంటర్‌కు చెందిన కోనం సత్యనారాయణ ఇంటిలో ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆర్.టి.సి.కాలనీకి చెందిన ఒరుగుల రవికుమార్ ఇంటిలో మరియు పటమట నిడమానురుకు చెందిన ఈలప్రోలు రామారావు ఇంటిలో దొంగతనాలు చేశారు. మొత్తం విజయవాడలో వీరు ఇద్దరు కలిసి పైన తెలిపిన విధంగా 18 నేరాలు చేశారు.

ఈ క్రమంలో 2016 సం॥ మార్చి నెలలో ఖమ్మం జైలు నుండి బయటకు వచ్చిన నాగరాజు మరియు వెంకటేష్‌లు కలుసుకున్నారు. అప్పటి నుండి ఇద్దరు కలసి విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 5, ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో 8, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 మరియు ప్రకాశం జిల్లా ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, మేదరమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, గుంటూరు జిల్లా మంగళగిరి తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం రాత్రి సమయాల్లో 23 ఇళ్ళ చోరీలుచేయడం జరిగింది.

నిందితులు చోరీ చేసిన బంగారు ఆభరణాలు మరియు వెండి వస్తువులను నగిడి దుర్గాప్రసాద్, పిళ్ళా అచ్యుతరావు మరియు జెర్రిపోతుల పైడిరాజుల ద్వారా విక్రయించి సొమ్ము చేసుకుంటారు.

చోరీల నియంత్రణపై దృష్టి సారించిన సిసిఎస్ పోలీసులు ది.02.02.2017న ఇళ్ళ చోరీలకు పాల్పడిన కుర్రపాటి వీరనాగరాజు, కాకర్ల వెంకటేష్‌లను మరియు రిసీవర్లైన నగిడి దుర్గాప్రసాద్, పిళ్ళా అచ్యుతరావు మరియు జెర్రిపోతుల పైడిరాజులను కూడా అరెస్ట్ చేసి, వీరి వద్ద నుండి 548 గ్రాముల బంగారు ఆబరణాలు, 400 గ్రాముల వెండి వస్తువులు మరియు రూ.2.85 లక్షల నగదు మొత్తం కలపి సుమారు రూ.20 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. పరారీలో ఉన్న మరో నలుగురు రిసీవర్లను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

-- xx --